విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

విద్యార్థులు ట్యాబుల ద్వారా ఉన్నత స్థితిలోకి రావాలి

విశాలాంధ్ర - కాట్రేనికోన : రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఉచితంగా సరఫరా చేస్తున్న ట్యాబులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని ఉన్నత స్థితిలోకి రావాలని కాట్రేనికోన జెడ్పీటీసీ నేల కిషోర్ ఉద్భోదించారు. బుధవారం పెనుమల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ బైజూస్ ట్యాబులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాన బోయిన నాగేశ్వరరావు, పెనుమల్ల, లక్ష్మి వాడ సర్పంచులు వంక ఏడుకొండలు, చొల్లంగి లక్ష్మీ వెంకటేశ్వరరావు, వైఎస్ఆర్సీపీ మండల పార్టీ కన్వీనర్ నల్లా నరసింహమూర్తి, వైసీపీ నాయకులు కుడుపూడి శివన్నారాయణ, స్కూల్ చైర్మన్ బడుగు మీరా, గుత్తాల చంటి, బీర సత్యనారాయణ, అనంతరం చెయ్యేరు, దొంతి కుర్రు ఉన్నత పాఠశాలలోనూ ట్యాబులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చెయ్యేరు సర్పంచ్ చెల్లి సురేష్, వైసీపీ నాయకులు నడింపల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్టీసీ కార్మికులు రిలే నిరాహార దీక్షలు రెండవ రోజుకు చేరుకున్నాయి. తొలుత నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ డిపో అధ్యక్షులు కేఎస్కే రావు, డిపో కార్యదర్శి కే త్రిమూర్తులు ఆధ్వర్యంలో జిఏ రాజు, ఎస్వి రమణ, కేపీ రావు డ్రైవర్లను దీక్షలో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా కే త్రిమూర్తులు మాట్లాడుతూ జోనల్ కమిటీ పిలుపుమేరకు జోనల్లో ఉన్న సమస్యలపై రెండు రోజులు రిలే నిరాహార దీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. యాజమాన్యం తక్షణమే తమ సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్యారేజీ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.శేఖర్ బాబు, బి. అప్పలరాజు, చింతపల్లి సతీష్, ఎన్. రాజేష్, బి. శ్రీనివాస్, పి. శ్రీనివాస్ తదితర కార్మికులు ఉన్నారు.

వైకాపా ప్రభుత్వంలోనే పేదలకు కార్పొరేట్ విద్య

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ప్రతి పేద విద్యార్థికి కార్పొరేట్ స్థాయి విద్యను అందించేది వైకాపా ప్రభుత్వం మాత్రమేనని ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ట్యాబ్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్వత మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల రూపురేఖలు పూర్తిగా మారిపోయి అన్నారు. ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యతోపాటు సాంకేతిక విద్యను అందించేందుకు ట్యాబ్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మండల విద్యాశాఖ అధికారి బి. అబ్బాయి మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఉన్న మూడు పాఠశాల విద్యార్థులకు 429 ట్యాబ్లను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం పరిశీలకులు కుడిపూడి భరత్, నగర పంచాయతీ చైర్ పర్సన్ అలమండ సత్యవతి, మండల వైకాపా ఇన్చార్జి బదిరెడ్డి గోవిందబాబు, శిడగం వెంకటేశ్వరరావు, నీరు కొండ సత్యనారాయణ, బొదిరెడ్డి గోపాలకృష్ణ (గోపి), చిక్కాల లక్ష్మణరావు, సూతి వీర కృష్ణ ప్రసాద్, జువ్విన వీర్రాజు, అడపా పార్థసారథి, దాకమర్రి లోవరాజు తదితరులున్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర - దేవరపల్లి : ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదిగి ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎంపీపీ కెవికె దుర్గారావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం డ్వాక్రా మహిళలకు పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ దుర్గారావు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు అనేక ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగడానికి స్వయంకృషితో పనిచేయాలన్నారు. కేవలం సబ్సిడీలు వస్తాయని పరిశ్రమలు పెట్టవద్దని తెలిపారు. లీడ్ బ్యాంకు మేనేజర్ దిలీప్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగటానికి బ్యాంకులు దోహదపడుతున్నాయన్నారు. జిల్లా పరిశ్రమ అధికారి సత్యనారాయణ మహిళలకు పరిశ్రమలు ఏ విధంగా పెట్టాలి అనే అంశంపై సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పీఎం ఎఫ్ఎంబి అధికారి రాజ్ కుమార్, డీఆర్డీఏ ఏపిఓ హేమంత్, ఎంపీడీవో కల్లూరి ఉమామహేశ్వర శర్మ, వెలుగు ఏపీఓ శ్రీనివాస్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదిత్య ఫార్మసీ కళాశాలకు ఎన్ఎసిఎ గుర్తింపు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య క్యాంపస్ నందు గల ఆదిత్య ఫార్మసీ కళాశాలకు ఎన్ఎఎసి ఎ(నాక్ - ఎ)గుర్తింపు లభించి నట్లు ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేసారు. నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ వారు కళాశాలలో గల ల్యాబ్, లైబ్రరీ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది మౌలిక సదుపాయాలు తదితర అంశాలను పరీక్షించిన త్రిసభ్య బృందం సిఫారసు మేరకు తమ ఆదిత్య ఫార్మసీ కళాశాలకు ఎన్ఎఎసి ఎ(నాక్- ఎ)గుర్తింపు లభించినట్లు సతీష్ రెడ్డి తెలిపారు. భారతదేశంలోని విద్యాసంస్థల, యూనివర్సిటీల యొక్క క్వాలిటీ స్టేటస్, కరిక్యులం, టీచింగ్, లెర్నింగ్, ప్రాసెస్, ఫ్యాకల్టీ రీసర్చ్ కళాశాల మౌలిక వసతుల ఆర్థిక వనరులు తదితర అంశాలను ప్రాధాన్యతా క్రమంలో ప్రమాణాలుగా తీసుకొని ఈ గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని అయన తెలిపారు. తమ కళాశాలకు 3.06/4.0తో ఎన్ఎఎసి ఎ గుర్తింపు రావడం ఆనందదాయకం అని అందుకు కృషిచేసిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్స్ డాక్టర్ డి. సతీష్ కుమార్, డాక్టర్ కె. రవిశంకర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలి

విశాలాంధ్ర-రాజానగరం: మండలంలోని కానవారం గ్రామానికి చెందిన పడమట శ్రీను అనే వ్యక్తిని కులం పేరుతో దూషించడమే కాకుండా దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పిఎస్, ఎంఎస్పిల ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టారు. మండల కేంద్రమైన రాజానగరం సాయిబాబా ఆలయం వద్ద నుండి ర్యాలీ నిర్వహించారు.దీనిలో భాగంగా పోలీసు స్టేషన్ వద్ద బైఠాయించి నినాదాలు చేశారు. స్టేషన్ ఎదుట రహదారి పై కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించారు. స్టేషన్ సీఐ కాశీ విశ్వనాథ్,డ్యూటీ పనులు పై వేరే జిల్లా వెళ్లడంతో విషయం తెలుసుకున్న కోరుకొండ సిఐ ఉమమహేశ్వర రావు సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన కారులతో మాట్లాడి,విషయాన్ని డిఎస్పి దృష్టికి తీసుకెళ్లారు.సీఐ కాశీ విశ్వనాథం ఇతర జిల్లాలో విధుల్లో ఉన్నారని,ఆయన వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం తో బాధితులు ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ ప్రతినిధులు ముమ్మిడివరపు చిన్న సుబ్బా రావు, కొత్తపల్లి గాంధీ,పల్లిరావు,సత్తిబాబు,వెంకన్న, ఎంఎస్పి కన్వీనర్ కొత్తపల్లి రఘు,ప్రధాన కార్యదర్శి వై. అప్పారావు, కొడమంచిలి వెంకట్రావ్,బాధితుడు పడమట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసుల్లో సత్వర న్యాయం జరిగేలా చర్యలు

- బాధితులకు అండగా ఉండేందుకు పరిహారం అందజేత
- కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు చట్టం మేరకు పరిహారం అందజేయడంలోనూ సత్వర న్యాయం జరిగేలా చూడటంలోనూ జిల్లా అధికార యంత్రాంగం బాధ్యతాయుతంగా కృషిచేస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ వివేకా నందహాల్లో కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ బాబు, శాసనసభ్యులు చిక్కాల రామచంద్రరావు, డీఆర్వో కె.శ్రీధర్ రెడ్డి, సమన్వయ శాఖల అధికారులు హాజరయ్యారు. జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసులు, విచారణలో పురోగతి, బాధితులకు సహాయం పంపిణీ, సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో వసతులు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. తొలుత గత సెప్టెంబర్లో నిర్వహించిన సమావేశంలో చర్చించిన అంశాలపై కార్యాచరణను సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జె.రంగలక్ష్మీదేవి వివరించారు.

ప్రతి అంశంపైనా ప్రత్యేక దృష్టి -కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా : సమావేశంలో కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్) సమావేశాలు ఫలప్రదంగా జరుగుతు న్నాయని..వీటిలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై ప్రత్యేకంగా దృష్టిసారించి, అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా.. భోజనం, వసతి, చదువు పరంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు జిల్లాలోని ఎస్సీ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. గత సమావేశంలో సభ్యుల విజ్ఞప్తి మేరకు జిల్లాలో షెడ్యూల్డు కులాల పేరుతో ఉన్న వీధుల పేర్లను మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

బాధితులకు భరోసా - ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ బాబు : కాకినాడ ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ బాబు మాట్లాడుతూ జిల్లాలో 2021లో 116 కేసులు నమోదుకాగా...ఈ ఏడాది ఇప్పటి వరకు 81 కేసులు రిజిస్టర్ అయినట్లు తెలిపారు. అ 2013 నుంచి ఇప్పటి వరకు చూస్తే 45 కేసులు అండర్ ఇన్వెస్టిగేషన్ (యూఐ)లో ఉన్నాయని వివరించారు. కేసుల్లో వీలైనంత త్వరగా ఛార్జిషీట్లు దాఖలు చేస్తున్నామని, విచారణ త్వరితగతిన పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

భావితరాలకు బంగారు వనరులు విద్యార్థులు

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : భావితరాలకు బంగారు వనరులు విద్యార్థులని మాజీమంత్రి కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు అన్నారు. స్థానిక రమణయ్యపేట మూడో బెటాలియన్ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో మండల విద్యాశాఖ అధికారి గణేష్ బాబు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పుల్లయ్య ఆధ్వర్యంలో పాఠశాల విద్య కమిటీ చైర్మన్ కడియాల రాజు 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ట్యాబులు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కన్నబాబు పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి పిల్లల బంగారు భవిష్యత్తు దృశ్యం ఉంచుకుని నేటి ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా ఈ ట్యాబులు ఉచితంగా పంపిణీ చేపట్టడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కిట్టు పాఠశాల విద్యా కమిటీ కోఆప్షన్ రాష్ట్ర కార్యదర్శి లింగ రవి, రమణయ్యపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు గంజా సత్తిబాబు వైసిపి నాయకులు పుల్ల కోటేశ్వరరావు, జంగా గగరిన్, రాయుడు నాగేశ్వరరావు, విత్తనాల రమణ, మార్కెట్ డైరెక్టర్ రేఖ రెడ్డి, రామదేవు చిన్న, సారధి, ధర్మారావు రామిరెడ్డి, పెదపూడి సతీష్, పాఠశాల సిబ్బంది ఉమారాణి, పిటి మాస్టర్ జార్జ్, సుమన్, మల్లికార్జున్ రాజు, రామలక్ష్మి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

కైకాల మృతి కాపు జాతికి తీరని లోటు

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : నవరస నటసార్వభౌముడు, సినీ నటులు కైకాల సత్యనారాయణ తెలుగు చలనచిత్ర పరిశ్రమకే కాకుండా కాపు జాతికి తీరని లోటని కాపు జేఏసీ కన్వీనర్ ఆంధ్ర కాపు సద్భావన సంఘం అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి ఏసుదాసు తెలిపారు. స్థానిక కాకినాడ ఎన్ఎఫ్సీఎల్ రోడ్లో ఉన్న శుభం కాపు కళ్యాణ మండపంలో కాపు రత్న సంఘ గౌరవ అధ్యక్షులు బసవ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కైకాల సత్యనారాయణ సంతాప సభలో అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి ఏసుదాసు, ఉపాధ్యక్షులు వినాయక మాధవరావు, సంఘ సలహాదారులు పేప కాయల నానాజీ పాల్గొని కైకాల చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర పరిశ్రమలో విశ్వ నట చక్రవర్తి ఎస్వీ రంగారావు తర్వాత కైకాల సత్యనారాయణ ఒకరిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కాపు సద్భావన సంఘం కార్యవర్గ సభ్యులు బాజీ బోయిన వెంకటేష్ నాయుడు, దామిశెట్టి శ్రీనివాస్, సీతయ్య దొర, బిందాన సురేష్, రెడ్డన్న రాజా, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్, జంక్షన్ బాబ్జి నిమ్మకాయల వెంకటేశ్వరరావు, నిరంజన్ నాయుడు, జొన్నాడ వెంకట రమణ, బావిశెట్టి వీరభద్రరావు, పిడుగు మురళి, ఆకేటి సత్యనారాయణ, కర్ణాసుల సత్యనారాయణ, చిలకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్సైన్స్దే అన్నిరంగాల్లో ఆధిపత్యం

జేఎన్టీయూకే వీసీ

విశాలాంధ్ర - కాకినాడ : స్థానిక జేఎన్టీయూకే ప్రాంగణంలో విశాఖపట్నం ఇనిస్టిట్యూట్ ఆఫ్ బయో ఇన్ఫర్మాటిక్స్, కంప్యూటేషనల్ బయాలజీ (ఐబిసిబి), సిహెచ్ ఎస్ఎన్ రీసెర్చ్ ఫౌండేషన్, హైదరాబాద్ బయోయాక్సిస్ డిఎన్ఏల సంయుక్త ఆధ్వర్యంలో "కంప్యూటర్ విజన్, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్, స్మార్ట్ డివైజస్ అండ్ నెట్వర్క్స్ అంశంపై రెండు రోజుల పాటు సదస్సు నిర్వహించనున్నారు. బుధవారం జరిగిన సదస్సులో ముఖ్యఅతిథిగా ఉపకులపతి జివిఆర్ ప్రసాదరాజు, విశిష్ట అతిథులుగా మాజీ ఉపకులపతి అల్లం అప్పారావు, అమెరికాలోని ఆన్లైన్ వీసా సిఇఓ డాక్టర్ జాన్, కె. వెల్లీ, వాల్డెన్ యూనివర్శిటీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ రఘు, బి. కొర్రపాటి, మలేషియాలోని యూనివర్శిటీ టెక్నికల్ మలేషియా మెలాకా సీనియర్ లెక్చరర్లు డాక్టర్ వరూషియా యాషిన్, డాక్టర్ జురాయిదా, డాక్టర్ జహేరా, ఢిల్లీ టెక్నలాజికల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ డా రుచికా మల్హోత్రా పాల్గొన్నారు. జేఎన్టియుకె రిజిస్ట్రార్ ప్రొ. ఎల్ సుమలత కాన్ఫరెన్స్ జనరల్ ఛైర్గా వ్యవహరించగా, డిఎంసి స్పెషల్ ఆఫీసర్ ప్రొ ఏఎస్ఎన్ చక్రవర్తి సదస్సుకు కన్వీనర్గా వ్యవహరిస్తున్నారు. ఉపకులపతి మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అన్ని రంగాలలో ఆధిపత్యం చెలాయిస్తుందని, అన్ని రంగాలలో ఈ రంగానిదే ఆధిపత్యమని పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి జెఎన్టియుకెలో సిఎస్ఈ విభాగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ కోర్సులను ప్రారంభించనున్నా మన్నారు. ఈ సదస్సులో జెఎన్టియుకె డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యావేత్తలు, పరిశోధక, ఇంజ నీరింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే జక్కంపూడి పర్యటన

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలో ఎమ్మెల్యే జక్కంపూడి పర్యటన గురువారం జరగనుంది. దీనిలో భాగంగా రఘుదేవపురం గ్రామంలో రైతు బజార్, కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం చేయనున్నారు. కార్మికుల కోసం నూతన నిర్మాణం జరగనున్న కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన చేస్తారు. కూనవరం, రఘుదేవపురం గ్రామంలో ఇటీవలే మరణించిన కుటుంబాలను పరామర్శించనున్నారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - సీతానగరం/కోరుకొండ : మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్న భారత దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘన స్వాగతం లభించింది. బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ నుంచి భద్రాచలం వెళుతూ రాజమండ్రి విమానాశ్రయా నికి చేరుకున్నారు. మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు జిల్లా ఇన్చార్జి మంత్రి సిహెచ్ వేణుగోపాలకృష్ణ, హోం మంత్రి తానేటి వనిత, జిల్లా కలెక్టర్ కె మాధవీలత, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్టి కృష్ణ బాబు, ఇంఛార్జి ఎస్పీ సిహెచ్ సుధీర్ కుమార్, డిజి ఫైర్స్ ఎన్ సంజయ్, ఏలూరు రేంజ్ డిఐజి జి పాలరాజు, ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ జ్ఞానేశ్వర రావు, విజయనగరం బెటాలియం కామాండెంట్ విక్రమసింగ్ పాటిల్ స్థానిక ప్రజా ప్రతినిధులు సోము వీర్రాజు, అధికారులు తదితరులు స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి భద్రాచలం పర్యటన నిమిత్తం ప్రత్యేక హెలికాప్టర్లో బయలు దేరి వెళ్లారు. రాష్ట్రపతి వెంట తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి, తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ మంత్రి సత్యవతి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు చేస్తే పతనమే

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్రవ్యాప్తంగా వైకాపా ప్రభుత్వ ఆధ్వర్యంలో దళితులపై దాడులు ఎక్కువయ్యాయని, దాడులు చేస్తే వారి పతనం ప్రారంభమవుతుందని వక్తలు పేర్కొన్నారు. దళితుడిని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన అనంత బాబును ఎమ్మెల్సీ పదవి నుంచి తప్పించాలని, ఇంత జరుగుతున్నా సీఎం జగన్ ఎందుకు మౌనంగా ఉంటున్నారో వివరించాలని వారు డిమాండ్ చేశారు. బుధవారం కాకినాడ అంబేద్కర్ భవన్లో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులతో ఎస్సీ, ఎస్టీలపై దాడులు హత్యలు-చట్ట పరమైన మార్గాలు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఎస్సీ, ఎస్టీ జేఏసీ కాకినాడ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సమైక్య తూర్పు గోదావరి జిల్లాకు చెందిన పలువురు నాయకులు హాజరై వారి గళాన్ని వినిపించారు. కాకినాడలో ఎమ్మెల్సీ అనంత బాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి వారి ఇంటికే డోర్ డెలివరీ చేసినా అతన్ని ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవి నుంచి తప్పించకుండా, అతనికి శిక్ష నుండి కాపాడేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తూ వస్తుందన్నారు. సరైన సమయానికి పోలీసులు తగు నివేదన అందజేయకుండా కాలయాపన చేస్తూ కోర్టులను తప్పుదారి పట్టించా రన్నారు. తక్షణమే వీధి సుబ్రహ్మణ్యం హత్యపై సీబిఐ విచారణ జరగాలని దానికి ప్రభుత్వం సహకరించాలని, అతని సహకరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి అండగా నిలవాలని వక్తలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం నాయకులు ముప్పాళ్ళ సుబ్బారావు, జంగా గౌతమ్, కేఎస్ శ్రీనివాస్, కొండేపూడి ఉదయ్ కుమార్, తోకల ప్రసాద్ వరప్రసాద్, బచ్చల కామేశ్వరరావు, గుడాల కృష్ణ, సబ్బతి ఫణేశ్వరరావు, తుమ్మల నూకరాజు, తాడి బాబ్జి, కాశి బాలయ్య, కొల్లాబత్తుల అప్పారావు, మాతా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఎస్సీ, ఎస్టీ కేసులు సత్వరమే పరిష్కరించండి

విశాలాంధ్ర - అమలాపురం : షెడ్యూల్ కులాలు మరియు తెగల అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసులను సత్వరం పరిష్కరించే దిశగా పోలీసు, రెవెన్యూ అధికా రులు సమన్వయంతో కృషిచేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కోరారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పౌరహక్కుల రక్షణ, ఎస్సీ, ఎస్టీ దురాగతాల నివారణ చట్టం అమలు, పిసిఆర్, పిఓఏ యాక్ట్ పై జిల్లా అప్రమత్తత పర్యవేక్షణ జిల్లాస్థాయి కమిటీ సమావేశమై కేసుల పరిష్కార పురోగతిపై కేసుల నమోదు నిందితుల అరెస్టు ఎఫ్ఐఆర్ చార్జిషీటు దాఖలు, నష్టపరిహారాలు చెల్లింపు, నేరారోపణ వివిధ కేసులకు సంబంధించి వైద్య, కుల ధ్రువీకరణ పత్రాలు జారీ స్థితిగతులపై రెవెన్యూ పోలీస్ అధికారులతో ఆయన నిశితంగా సమీక్షించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు న్యాయ, పోలీసు, సంబంధిత అధి కారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పి.గన్నవరం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు, అదనపు ఎస్పి లతా మాధురి, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

pnb Housing Finance Limited

కార్పొరేట్ ఆఫీస్ : 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22, కె.జి.మార్గ్, న్యూఢిల్లీ - 110001
ఫోన్స్ : 011-23357171, 23357172, 23705414

పిఎన్బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, సేలం ప్రొడక్టివిటీ కౌన్సిల్, ఎస్పిసి భవన్, మునివన్నన్ స్ట్రీట్, కొత్త బస్టాండ్ ఎదుట, సేలం-636 004

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క చాప్టర్ -3 యొక్క సెక్షన్ 13(2), ఈరోజు వరకు సవరించినట్లు నిబంధన 3(1)తో చదివే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధనలు,2002 కింద నోటీసు

మేము, పీఎన్బీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై "పీఎన్బిహెచ్ఎఫ్ఎల్" గా చదువునది)... సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం"గా చదువునది) యొక్క చాప్టర్ -3 యొక్క సెక్షన్ 13(2) కింద డోర్ నం.39-3-2, అర్కే ప్లాజా, 1వ అంతస్తు, అంజనేయ జ్యువెల్లర్స్ పక్కన, మసీదువీధి, లబ్బీపేట, విజయవాడ-520010 నందు కలిగియున్న మా బ్రాంచ్ విజయవాడ బ్రాంచ్ ద్వారా డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు వాయిదాలు/వడ్డీ చెల్లింపు విఫలమైనందున రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా/నేషనల్ హౌసింగ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం మీ ఎకౌంట్ నిరర్థక ఆస్తి (ఎన్పీఏ)గా వర్గీకరించబడినందున, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారులందరికీ మా అధీకృత అధికారి ద్వారా పేర్కొన్న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. అసలు, వడ్డీ మొదలైన వాటి వాయిదాల చెల్లింపులో మీ యొక్క వైఫల్యాలు ఇందులోని అంశాలు. ఈ డిమాండ్ ప్రచురణ తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో, ఈ కింద పేర్కొన్న బకాయి మొత్తాన్ని రాబోయే వడ్డీ, ఛార్జీలతో సహా పీఎన్బీహెచ్ఎఫ్ఎల్ చెల్లించవలసిందిగా మీకు పిలుపునివ్వడమైనది. విఫలమైనట్లయితే పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4)లోని అన్ని లేదా ఏదైనా నిబంధనల ప్రకారం అవసరమైన చర్య/చర్యలను పీఎన్బీహెచ్ఎఫ్ఎల్ తీసుకుంటుంది. లేదా రుణగ్రహీతలు మరియు హామీదారుల హామీగా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకోవడం సహా హామీగా పెట్టిన ఆస్తులన్నీ లేదా ఏదైనా ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ ఆస్తులపై చట్టంలోని సెక్షన్ 13(4) యొక్క నిబంధనల్లోని అన్నీ లేదా అవసరమైన చర్య/చర్యలను తీసుకుంటుంది.

బహిరంగ వేలం, ప్రజల నుంచి కొటేషన్లు, టెండర్లు ఆహ్వానించుట లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా హామీగా పెట్టిన ఆస్తుల వేలం కొరకు నోటీసు ప్రచురణ తేదీ వరకు పీఎన్బీహెచ్ఎఫ్ఎల్ ద్వారా మాత్రమే వెచ్చించిన అన్ని వ్యయాలు మరియు ఖర్చులతో కలిపి మొత్తం బకాయిని చెల్లించేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13, ఉప సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా ఆహ్వానించడమైనది. ఇంకా, పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తులను అమ్మకం, లీజు లేదా మరేదైనా ఇతర మార్గంలో బదిలీ చేయకుండా చట్టంలోని 13(13) కింద మిమ్మల్ని నిషేధించడమైనది.

వ. సం.	లోన్ ఎకౌంట్ సంఖ్య(లు)	బ్రాంచ్	రుణగ్రహీత & సహ-రుణగ్రహీత పేరు/చిరునామా	హామీదారు పేరు/ చిరునామా	తాకట్టు పెట్టబడిన ఆస్తి(లు)	డిమాండ్ నోటీసు తేదీ	డిమాండ్ నోటీసు తేదీ నాటికి మొత్తం బకాయి
1.	HOU/ SLM/ 0418/ 513079	సేలం	"శ్రీ శరవణన్ ఎం, 11/158, మరకొట్టాయ్ కడయంపట్టి, సేలం, తమిళనాడు-636451, ఇండియా, ఎ/42, బి ఎస్ ఆర్ సి ఆర్ పీఎఫ్ మారేడుమిల్లి పోస్ట్, వయా రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్-533295, ఇండియా, శ్రీమతి శశికళ ఎస్, 11/158, మరకొట్టాయ్ కద్యంపట్టి, సేలం, తమిళనాడు-636451, ఇండియా"	ఎన్ఏ	కొత్త ఎస్ ఎఫ్ నం.377/1ఎ, పాత ఎస్ ఎఫ్ నం.375/1ఎ, పట్టా నం.1024, ప్లాట్ నం.41, బీజే నగర్, అమని మరకొట్టాయ్ గ్రామం, ఓమలూర్ సబ్ రిజిస్ట్రీ, సేలం, సేలం, సేలం, తమిళనాడు, ఇండియా-636451	16-11-22	రూ.1629437.94/- (పదహారు లక్షల ఇరవై తొమ్మిదివేల నాలుగు వందల ముప్పై ఏడురూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే)

ప్రదేశము : రాజమండ్రి, తేదీ: 29/12/2022, సం/-అధీకృత అధికారి, ఎం/ఎస్. పిఎన్బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఐఓసిఎల్లో డీజిల్ అమ్మకాలు ప్రారంభం

విశాలాంధ్ర - గోకవరం : గోకవరం మండలం గుమ్మలదొడ్డి గ్రామ పంచాయతీలో ఐఓసీఎల్ కంపెనీ బంకులో బుధవారం నాడు గ్రీన్ డీజిల్ ఆయిల్ అమ్మకాలను ఐఓసీఎల్ గోకవరం డిపో చీఫ్ టెర్మినల్ మేనేజర్ కె.కమలాకర్ ప్రారంభించారు. ఎన్హెచ్ 516 మొదటి ఎగ్రస్టా గ్రీన్ డీజిల్ ఆయిల్ అమ్మకాలను చీఫ్ మేనేజర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ డీజిల్ వాడకం వల్ల ఇంజన్ మైలేజ్ పెరుగుతుందని, పికప్ పెరుగుతుందని వివరించారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు పొగ ఇంజను శబ్దం తగ్గుతుం దన్నారు. ఈ డీజీలు లీటరు 102-50 పైసలు రేటు చెల్లించాల్సి ఉంటుందన్నారు. గుమ్మల దొడ్డి గ్రామంలో ఉన్న సీఎల్ బంకులో ఈ డీజిల్ అమ్మకాలకు లభ్యంగా ఉందని వాహనదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సేల్స్ మేనేజర్ డీజిల్ వాడకం ప్రయోజనాలను ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పి. సత్యనారాయణ రెడ్డి, సహచర డీలర్, పలువురు వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు.

జాతీయ క్రీడా పోటీలకు జొన్నాడ విద్యార్థి

విశాలాంధ్ర - ఆలమూరు : జాతీయ స్థాయిలో జరిగే అథ్లెటిక్ పోటీలకు అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ శ్రీ ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి చెల్లబోయిన వెంకట ప్రదీప్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు డి. సత్తిబాబు తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో జిల్లాస్థాయి స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జరిగిన అంతర జిల్లా జూనియర్ నేషనల్ అథ్లెటిక్ మీట్ కం సెలెక్షన్లో వెంకట ప్రదీప్ 1600 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం కైవసం చేసుకున్నాడని ఆయన అన్నారు. వచ్చే ఏడాది జనవరి 12,13,14వ తేదీల్లో బీహార్ రాష్ట్రం పాట్నాలో జరిగే జాతీయ అథ్లెటిక్ పోటీలలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన వెంకట ప్రదీప్ను పాఠశాల వ్యవస్థాపకులు ద్వారంపూడి నాగేంద్ర సత్యనారాయణ రెడ్డి (దొరబాబు), సర్పంచ్ కట్టా శ్రీనివాసు, ఉపసర్పంచ్ నాంద్ర నాగమోహన్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ నాగిరెడ్డి జనార్ధన్, నల్లమిల్లి రామారెడ్డి, తాడి ఆదిత్య రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటరత్నం అభినందించారు.

సాంకేతిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - మండపేట : విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకు పరిమితం కాకుండా రాష్ట్ర విద్యా వ్యవస్థలో సాంకేతిక ఆవిష్కరణకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంకురార్పణ చేసారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దులం వెంకన్న బాబు పేర్కొన్నారు. శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు ఆదేశాల మేరకు మండపేట మండలం కేశవరం గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్లను తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దూలం పద్మ వెంకన్నబాబు పంపిణీ చేశారు. స్కూల్ కమిటీ చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్, మండల ఆర్బికే చైర్మన్ అన్నందేవుల చంద్రరావు, ఎంపీటీసి అన్నందేవుల కృష్ణ, వార్డు మెంబర్లు అల్లంపల్లి కిశోర్, మాజీ ఎంపీటీసి తుపాకుల ప్రసన్న కుమార్, నాయకులు మన్నే భూషణం, కూసు అబ్బు, ముక్కపాటి శ్రీను, అద్దంకి రమణ, సలాది శివ, పెదపాటి శివయ్య, మన్నే బాబీ, బండెల సాయిరామ్, విన్నకోట ప్రసాద్, కొల్లి సుబ్రహ్మణ్యం, యడ్ల రవి, చంద్రమళ్ళ యసయ్య, కంచుమర్తి శ్రీనివాస్, యడ్ల చిట్టిబాబు, చంద్రమళ్ళ ప్రకాష్, గుత్తుల రాజశేఖర్, పోసుపో బుల్లిరాజు, తవిటికి మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - మండపేట : భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బుధవారం మండపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎఐసిసి సభ్యులు, మండపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ కామన ప్రభాకరరావు నేతృత్వంలో ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి మోటార్ కాంగ్రెసు నాయకులు కాకి సూరిబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను కామన ఎగురవేశారు. ఈదేశాన్ని అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కామన తెలియజేసారు.

జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్గా జనపరెడ్డి బాబు, నానాజీ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - గోకవరం : తూర్పుగోదావరి జిల్లా మెట్ట ప్రాంతం జగ్గంపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని మార్కెట్ యార్డ్ చైర్మన్గా గోకవరం మండలంలోని కొత్తపెల్లి మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన జనపరెడ్డి సుబ్బారావు (బాబు) బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. వైస్ చైర్మన్గా గోకవరం మేజర్ గ్రామపంచా యతీకి చెందిన బత్తుల నానాజీతో పాటు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుతో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా గోకరానికి చెందిన మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బత్తుల నానాజీ విలేకరులతో మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి జగ్గంపేట నియోజకవర్గం జ్యోతుల చంటిబాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన జగ్గంపేట అసెంబ్లీ నియోజకవర్గం వైస్ చైర్మన్ పదవికి తాను న్యాయం చేస్తానని బత్తుల నానాజీ ఈ సందర్భంగా అన్నారు.

బైజుస్ యాప్ ద్వారా బోధన

విశాలాంధ్ర - తాళ్ళపూడి : రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి జగ న్మోహన రెడ్డి విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని జెడ్పి వైస్ చైర్మన్ పోసిన శ్రీ లేఖ అన్నారు. బైజ్యూస్ యాప్ ద్వారా మరింత నాణ్యమయిన బోధనకై ప్రభుత్వం విలువైన టాబ్ లను విద్యార్థులకు ఉచితంగా అంద చేస్తోందని శ్రీ లేఖ తెలిపారు. తాళ్లపూడి సర్పంచ్ నక్కా అనురాధ , అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోసిరాజు హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఆధునిక విధానాలను విద్యార్థులకు చేరువ చేస్తున్నారని , దానిలో భాగమే టాబ్ ల పంపిణీ అన్నారు. తాళ్లపూడి జెడ్పి ఎచ్ స్కూల్ నందు 8 వ తరగతి విద్యార్థులకు 104 టాబ్లు పంపిణీ చేశామని ప్రధానోపాధ్యాయులు మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ బంగార్రాజు, కస్సే దుర్గ, వైకాపా నాయకులు నక్కా చిట్టిబాబు, వైస్ ఎంపీపీ కోదాటి కనకం, ఎంపిటిసి నాయుడు విజయ లక్ష్మి, నాయుడు రత్నజి, వార్డు మెంబెర్ రమేష్ , ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ట్యాబ్ల పంపిణీ

విశాలాంధ్ర - సీతానగరం : రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా చేతులు మీదుగా విద్యార్థులకు గురువారం ట్యాబ్లు అందజేస్తారని మండల విద్యాధికారి స్వామి నాయక్ తెలిపారు. ఎమ్ఈఓ స్వామి నాయక్ విలేకరులతో మాట్లాడుతూ సీతానగరం మండలానికి మొత్తం 653 ట్యాబ్లు వచ్చాయని అందులో 68 ట్యాబ్లు ఉపాధ్యాయులకు, మిగిలిన 585 విద్యార్థులకు అందజేస్తారని అన్నారు. ఈ ట్యాబ్లో 64 జిబి ఇంటర్నల్ మెమరీ, 3 జీబీ ర్యామ్తో ఉంటుందని అన్నారు. కోరుకొండ మండలం దోసకాయల పల్లి గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నియోకవర్గస్థాయిలో ట్యాబ్లు పంపిణీ జరుగుతుందని, అధికారులు, విద్యార్థులు ఏర్పాటు చేసిన బస్సుల్లో అక్కడకు చేరుకోవాలని అన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతున్నదని టిడిపి పోలవరం నియోజకవర్గ ఇన్చార్జి బొరగం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కన్నాపురం గ్రామంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో బొరగం శ్రీనివాస్ పాల్గొన్నారు.గ్రామంలోని ప్రజల వద్దకు, దుకాణాల వద్దకు వెళ్లి వైసిపి పాలనలో, జగన్ రెడ్డి నిరంకుశ విధానాలతో 15 అంశాలను ప్రాతిపదికగా తీసుకుని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని నమోదు చేశారు. ప్రజల తరుపున టిడిపి చేస్తున్న పోరాటానికి మద్దతుగా 091- 92612 92612 నంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు కేకే బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మ రామ గంటలయ్య, టిడిపి మండల ఉపాధ్యక్షులు నిమ్మగడ్డ రవీంద్రనాథ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు, ఏలూరు జిల్లా పార్టీ అధికార ప్రతినిధి జారం చాందినీ విద్యాసాగరిక తదితరులు పాల్గొన్నారు.

దేవుడిపట్ల విశ్వాసంతో ఉండాలి

విశాలాంధ్ర - గణపవరం : దేవుని యందు నమ్మకంతో, విశ్వాసంతో నిజమైన క్రైస్తవులుగా ఉండి దేవుని దీవెనలు పొందాలని నేషనల్ బైబిల్ ఏపిస్కోపల్ డయాసిస్ క్రిస్టియన్ థియలాజీ కాలేజీ నిర్వాహకులు బ్రదర్ రొక్కాల నాగ బుజ్జి తెలిపారు. బుధవారం గణపవరంలోని వైయస్సార్ ఇందిరమ్మ కాలనీ వద్ద విశ్వాసుల ప్రార్థన సహవాసము కల్వరి దర్శనం చర్చి వద్ద స్థానిక సంఘ కాపరి పి. ధర్మారావు (పాల్ డేవిడ్ రాజు) ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుక దేవుని మహా కృప బట్టి ఘనంగా జరిగింది. క్రిస్మస్ వేడుకకు ముఖ్య ప్రసంగలుగా దేవుని సువార్తికులు బ్రదర్ . రొక్కాల నాగ బుజ్జి పాల్గొని దేవుని వాక్యాన్ని, క్రిస్మస్ సందేశాన్ని ప్రకటిస్తూ క్రైస్తవులందరూ దేవునియందు నమ్మకంతో విశ్వాసంతో దేవుడిని ప్రేమించి ఆయనను ఆత్మతోను సత్యముతోను ఆరాధించి దేవుని దీవెనలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమం వి . రవికుమార్ అధ్యక్షతన జరిగింది. దేవుని సువార్తికులు ఈదా ఏసు రత్నం, ధర్మ రావు, సేవకురాలు రొక్కాల ఆశీర్వాదం, కాటం రాజు, విజయ్ కుమారి, తోట మోహన్ రావు, లూథియా, కాలేబు, విజయ, ఉమా, లక్ష్మి, దేవమణి అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర- ఏలూరు : కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నగర అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్ రావు పార్టీ జెండాను ఆవిష్కరించి,కేక్ ను కట్ చేసి వేడుకల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య తెచ్చి ,అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. పార్టీ గురించి ప్రాణాలు అర్పించింది గాంధీ కుటుంబ మేనని కొనియాడారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు డి.చంద్రశేఖర్, లంకా రామ్మోహన్, గౌదరంగబాబు, చంద్రకాంతమ్మ,ఏ.వెంకటేశ్వరరావు, ఎం.సాయి మురళి, కొమ్మన సాంబశివరావు, వైవీ మల్లేశ్వరరావు,సేవాదళ్ సుబ్బారావు , పలువురు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర- పెదవేగి : మారుతున్న ఆధునిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు 8వ తరగతినుండే అవగాహన కలిగి ఉండాలని దెందులూరు శాసన సభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. మండలంలో కొప్పాక, పినకడిమి, భోగాపురం, రామచంద్రపురం, కూచిపూడి, రామసింగవరం తదితర గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ సాంకేతిక నైపుణ్యం పెంచుకునేందుకు ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఉచితంగా ట్యాబ్ లు అందిస్తోందన్నారు.ఆధునిక ఇంటర్నెట్ టెక్నాలజీని ఈ ట్యాబ్ ల ద్వారా విద్యార్థులు అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను ఎదగాలని విద్యార్థులకు ఉద్బోదించారు. విద్యార్థులు ఆధునిక టెక్నాలజీ విద్యలో ఆణిముత్యాలుగా మెరిసి తల్లిదండ్రులకు పాఠశాలలకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు.

తల సేమియా చిన్నారులకు రక్త మార్పిడి

విశాలాంధ్ర - ఏలూరు : ప్రభుత్వ బోధనా ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ తలసేమియా భవనంలో 10 గురు తలసీమియా చిన్నారులకు రక్తమార్పిడి నిర్వహించామని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బి.వి కృష్ణారెడ్డి తెలిపారు. తలసేమియా చిన్నారుల తో పాటు వారి తల్లిదండ్రులకు 25 మందికి మధ్యాహ్నం ఒక దాత సహకారంతో ఉచిత భోజనం ఏర్పాటు చేసినట్లు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బి.వి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డాక్టర్ ఆర్.ఎస్.ఆర్.కె.వరప్రసాద రావు, డాక్టర్ జి. చైతన్య కిరణ్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర- నూజివీడు టౌన్ : అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవం స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పరిమి సాగర్ కుమార్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాగర్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి కాంగ్రెస్ పార్టీ సేవలు అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగ భరత్, సీనియర్ నాయకులు యార్లగడ్డ ఆంజనేయులు, చీకటి రాజు, మొగధాటి నాగయ్య, వనవా ఫ్రాన్సిస్, పరిమి అజరయ్య, పరిమి కిషోర్ కుమార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - గణపవరం: భీమవరంలో జరిగే వచ్చేనెల జనవరి 2.3.4 తేదీలలో సిఐటియు రాష్ట్ర మహాసభలు. జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో ప్రచార జాత బుధవారం గణపవరం పోలీస్ ఐలాండ్ వద్ద ప్రచార సభ జరిగింది. సభలో సిఐటియు మండల కార్యదర్శి ఎం పెంటారావు అధ్యక్షతన జరిగిన సభకు జిల్లా నాయకులు ఎం రామాంజనేయులు ఎం కళ్యాణి మాట్లాడుతూ ఉద్యోగులు కార్మికులు కార్మికులు సమస్యలు పరిష్కారం కోసం చర్చిస్తావని ఈ మహాసభలకు జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు హాజరవుతారని.జనవరి 2వ తేదీన జరిగే బహిరంగ సభను భారీ ప్రదర్శన. ఉద్యోగులు కార్మికులు ప్రజలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సభలో ఎస్ లారెన్స్ కుమారి, పి గోవిందు, నారపల్లి రమణారావు. కె ఝాన్సీ, హసీనా, హిస్టరీ, ఆర్.రమణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరికలు

విశాలాంధ్ర- తణుకు : ముద్దాపురం గ్రామం నుండి టీడీపీ పార్టీ నాయకులు బొల్లా శ్రీనివాస్, కార్యకర్తలు బుధవారం రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల శాఖ మంత్రి డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. మంత్రి కారుమూరి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తణుకు మండల అధ్యక్షులు పోలేపల్లి వెంకట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ జగనన్న ఇంటి స్థలాలు పట్టాలు

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : అర్హులైన ప్రతి ఒక్కరికి జగనన్న ఇంటి స్థలాలు ఇస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు స్థానిక క్యాంపు కార్యాలయం లో బుధవారం జరిగిన వైయస్సార్ జగనన్న ఇల్లాపట్టాల పంపిణీ సభలో ఆయన ప్రసంగించారు. తాడేపల్లిగూడెంలో 4200 మందిని ఇల్లు లేని వారిగా గుర్తించామన్నారు .అందులో 3400 మందికి ఇప్పటికే పట్టాలు పంపిణీ చేసి గృహ నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. మిగిలిన వారికి కూడా 90 రోజులలో పట్టాలు పంపిణీ కార్యక్రమంలో పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇందులో భాగంగా నేడు 133 మందికి పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు .100 ఎకరాలలో లేఔట్ లు వేసి జగనన్న ఇంటి స్థలాలు పంపిణీ చేశామన్నారు .మరో 25 ఎకరాలు సేకరించడానికి జిల్లా కలెక్టర్ తో మాట్లాడటం జరిగిందన్నారు. వైసిపికి ముఖ్యమంత్రి జగనన్నకు మద్దతుగా ఉండాలని ఆయన కోరారు. ఇంకా ఈ సభలో వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కొలుకులూరి ధర్మరాజు, మున్సిపల్ కమిషనర్ బి బాలస్వామి, తహసిల్దార్ అప్పారావు, హౌసింగ్ డిఇ ప్రసాదు లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైకాపా యువ నాయకులు కొట్టు విశాల్ ,మాజీ జడ్పిటిసి ముప్పిడి సంపత్ కుమార్ వైకాపా నాయకులు రాజా త్రినాథ్, మేడపాటి జనార్ధన్ రెడ్డి, మేడపాటి చెల్లారెడ్డి, మానుకొండ వెంకటేశ్వరరావు, బొలెం రామలక్ష్మి ,బోనం నిర్మల, వెలిశెట్టి నరేంద్ర కుమార్, వెలనాటి సత్తిబాబు, బొద్దు సాయిబాబా, సర్వేయర్ రౌతు రామకృష్ణ, వార్డు ఇన్చార్జిలు పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్య పేద పిల్లల ఆస్తి

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వాలంటీర్ల దగ్గర వారి వివరాలు ఉంటాయని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. బుధవారం జీలుగుమిల్లి పంచాయతీ రామన్నపాలెం కాలనీలో గడపగడప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు ఏ విధమైన సమస్యలున్నా వాలంటీర్లకు చెప్పి వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. స్థానిక ఎస్ సి హాస్టల్ నుండి మురుగునీరు మా కాలనీ వైపు వస్తున్నాయని ఆ నీరు దుర్వాసన వస్తుందని ఈ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం స్థానిక జడ్ పి హైస్కూల్లో 8వ తరగతి చదివి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కే పోచమ్మ, జడ్పిటిసి మల్లం వసంతరావు, జీలుగుమిల్లి సర్పంచ్ సిరి జగదాంబ, ఉపసర్పంచ్ బొంతు రవితేజ, తాసిల్దార్ గద్దం ఎలీషా, ఎంపీడీవో కే మంగతాయారు, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు బోధ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఎస్ శ్రీనివాసు, కో ఆప్షన్ మెంబర్ బి ప్రేమ్ కుమార్ , వైసిపి సీనియర్ నాయకులు చందా ప్రసాద్ ,పంచాయతీ కార్యదర్శి పి అశోక్ కుమార్, హెచ్ఎం ఎస్ రామారావు ఎంఈఓ కే శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-టి.నరసాపురం : ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. ఏపిగుంట పంచాయతీ శ్రీరామవరం గ్రామంలో బుధ వారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 20మంది గర్భిణీ స్త్రీలకు, 40మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా వుంచాలి అన్నారు.నివాసిత ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని మంచుకు దూరంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి జి రాజ్యలక్ష్మి, ఏఎన్ఎం జ్యోతి, ఆశావర్కర్లు 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఉపాధ్యాయుల ఆర్థిక సహకారం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : ప్రమాదంలో గాయపడిన తామరఖండి వందన అనే విద్యార్థినికి పెదతాడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు 40 వేల రూపాయలు ఆర్థిక సహకారాన్ని అందజేశారు. పాఠశాల నుంచి ఇంటికి వెళ్ళే సమయంలో ప్రమాదవశాత్తు జారిపడిపోవడంతో కాలుకి తీవ్ర గాయం అయ్యింది. దీంతో తల్లిదండ్రులు ప్రవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. తల్లిదండ్రులు శ్రీకాకుళం జిల్లా నుంచి పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి సమీపంలోని కోళ్ళపారంలో ఉపాధి నిమిత్తం రావడంతో వారికి ఆరోగ్యశ్రీ కార్డు లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ విద్యార్థి వందన కు చికిత్స అందించారు. మానవత దృక్పథంతో విద్యార్థి ఆర్థిక ఇబ్బందిని దృష్టిలో పెట్టుకుని స్పందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ లాల్ బీబీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు 40 వేల రూపాయలు ఆర్థిక సహకారం బుధవారం విద్యార్థి తల్లిదండ్రులు నాగరాజు, లక్ష్మీలకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బద్దె విజయశ్రీ గండికోట శ్రీనివాస రావు, మంతెన లక్ష్మీపతిరాజు, మేకా రామారావు, ఆకెళ్ళ విజయ కుమార్, ఆలపాటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల పేరుతో పెన్షన్లకు కోత



విశాలాంధ్ర - ఏలూరు : జనవరి నుంచి పెన్షన్ మొత్తం పెంచుతున్నట్లు అర్భాటంగా ప్రకటించిన ముఖ్యమంత్రి జగన్ ఇప్పటికే ఉన్న పెన్షన్లలో నిబంధనల పేరుతో కోత విధించే దుకు కుట్ర పన్నారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి బడేటి రాధాకృష్ణయ్య(చంటి) ఆరోపించారు. టిడిపి చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఏలూరు జిల్లా వాణిజ్య సెల్ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన వ్యాపారస్తులకు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడేటి చంటి ఏలూరు లోని వాణిజ్య సముదాయాలలో ప్రతి షాపునకు వెళ్లి వ్యాపారాలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 14 అంశాల్లో వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వం వస్తే వ్యాపారులకు పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం బడేటి చంటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి అభివృద్ధిని మరచి తన వైఫల్య పాలనతో అన్ని వర్గాలపై పన్నుల భారం మోపుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమం లో వాణిజ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడెటి రఘు,ఏలూరు పార్లమెంట్ అధ్యక్షులు కేకే బాబు, కార్యదర్శి రాజు, నగర వాణిజ్య సెల్ అధ్యక్షులు ఎం. జనార్ధన్, కార్యదర్శి టి. మనోహర్,ఎం ప్రసాద్, మోహన్ బోస్లే,పి. రాంబాబు,టి. అరుణ,పి. సంధ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 43,551మంది కౌలు రైతులకు

సిసి ఆర్ సి కార్డుల అందజేత

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లాలో 2022-23 సంవత్సరంలో 57,652 సి.సి.ఆర్.సి కార్డుల లక్ష్యానికి ఇంతవరకు 43,551 కార్డులు కౌలు రైతులకు అందించడం జరిగిందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై.రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.సి.సి.ఆర్.సి కార్డులపై ఆయా మండలాలలోని బ్యాంకుల నుండి ఇప్పటివరకు మొత్తం రూ 46.79 కోట్లను పంట రుణాలుగా మంజూరు చేయడమైనదన్నారు.ప్రభుత్వ అందించు వివిధ పథకాలైన పెట్టుబడి రాయితీ , రైతుభరోసా , ధాన్యం అమ్ముకోవడం వంటివి ఎటువంటి ఇబ్బంది లేకుండా సి.సి.ఆర్.సి కార్డులు పొందిన కౌలు రైతులకు అందే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు భూయజమాని వారి వారి కౌలురైతులను సమన్వయ పరుస్తూ ఇరువురూ పరస్పర అంగీకారానికి వచ్చు దిశగా గ్రామాలలో రైతుల సమావేశములు ఏర్పాటు చేయుట వంటి చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు.

దొంతికుర్రులో ఇదేం కర్మ రాష్ట్రానికి

విశాలాంధ్ర - కాట్రేనికోన : మండల తెలుగుదేశం ఆధ్వర్యంలో దొంతికుర్రు గ్రామంలో గురువారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటా తిరిగి వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలను పంచి ఇదేం కర్మ అనే ప్లే కార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ వైసీపీ పాలనలో మాకు ఒరిగిందేమీ లేదని, బియ్యం తదితర నిత్యవసర ధరలను పెంచి పేదలను ఇక్కట్ల పాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - ఆలమూరు : కపిలేశ్వరపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల ఆలమూరు మండలంలో పలు గ్రామాల అంగన్వాడి కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, సహాయకురాల పోస్టులు భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కపిలేశ్వరపురం ఐసిడిఎస్ సిడిపిఓ ఏ గజలక్ష్మి తెలిపారు. అంగన్వాడి కార్యకర్త ఒక పోస్టుకు గాను పెదపల్ల-3 ఓసి అంగన్వాడి సహాయకురాలు పోస్టులకుగాను బడుగువానిలంక-2 బిసి డి, మూలస్థాన అగ్రహారం- 8 ఎస్సీ, చొప్పెల్ల-7 ఎస్సీ, చెముడులంక-5 ఓసి, మూలస్థాన అగ్రహారం-6 ఓసిలకు కేటాయించినట్లు సిడిపిఓ తెలిపారు. పై ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు స్థానిక వివాహితులై పదవ తరగతి ఉత్తీర్ణత చెంది ఉండాలని, 01 జూలై 22వ తేదీ నాటికి 21వ సంవత్సరం నిండి 35 సంవత్సరాలులోపు ఉండాలని, దరఖాస్తుతో పాటు విద్యార్హత, స్థానిక, కుల ధ్రువీకరణ పత్రంతో పాటు పుట్టిన తేదీ, ఆధార్ కార్డు నకళ్ళను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తును కపిలేశ్వరపురం ఐసిడిఎస్ కార్యాలయం పనివేళల్లో జనవరి 7వ తేదీ లోపు అందజేయాలని ఆమె తెలిపారు. ఖాళీ దరఖాస్తులు కపిలేశ్వరం ఐసిడిఎస్ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని కావలసిన అభ్యర్థులు ఉదయం 10 గంటల నుండి 5 గంటలు లోపు కార్యాలయం పనిచేసే రోజుల్లో పొందవచ్చునని, మరిన్ని వివరాలకు కార్యాలయాన్ని సంప్రదించాలని సిడిపిఓ తెలిపారు.

కొత్త మోటారు ఏర్పాటు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : మండల కేంద్రమైన తాళ్లపూడి పంచాయతీ భాగమైన కుకునూరు సచివాలయ పరిధిలో మోటార్ పాడై త్రాగు నీటి సరఫరాకు ఆటంకం కలగటంతో అత్యవసర పనుల క్రింద పనులు చేపట్టినట్లు సర్పంచ్ నక్కా అనురాధ తెలిపారు. ఈ మేరకు పంచాయతి కార్యదర్శి డి.ఎస్.సి శ్రీనివాస్ మాట్లాడుతూ, త్రాగు నీటి సరఫరాకు ఆటంకం కలగకుండా 10 ఎచ్.పి కొత్త మోటారు ను సుమారు 65 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ మేరకు బుధ వారం కొత్త మోటోర్న బిగించి నట్లు చెప్పారు. నాయకులు నక్కా చిట్టిబాబు, అనురాధ దంపతులు అధికారులతో కలిసి పనులు పర్యవేక్షించారు.

కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-దేవరపల్లి: 138 వ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరపల్లి మండలం దుద్దుకూరులో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెలగా రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పిసిసి సభ్యులు కాకర్ల హరిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకర్ల హరిబాబు మాట్లాడుతూ పిసిసి ప్రసిడెంట్ గిడుగు రుద్రరాజు రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈనెల 30వ తేదీన రాజమండ్రి లో ఆనం రోటరీ హాల్లో ఉదయం 10గంటలకు కాంగ్రెస్ నాయకుల సమావేశం జరుగుతుందని కార్య కర్తలు, నాయకులు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ సెక్రటరీ చాపల వెంకటేశ్వరరావు, నల్లజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఫ్రాన్సిస్, గుత్తికొండ సూరిబాబు, పాపోలు గంగారావు, శ్రీ మన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



విశాలాంధ్ర - మామిడికుదురు : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మామిడికుదురు సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ కూడలిలో పార్టీ జెండా ఎగర వేశారు. మండల అధ్యక్షులు గెద్దం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు నాయకత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. జిల్లా కార్యదర్శి అప్పన శ్రీరామకృష్ణ, నీతి పూడి బాల సత్యనారాయణ, ఎం రత్నం తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకునేందుకు

ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర-గోపాలపురం : సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులు అందిపుచ్చుకునే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంప్యూటర్ ట్యాబ్ లను 8వ తరగతి విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం కె నారాయణ, గోపాలపురం హెచ్ఎం సోమశేఖర్ సొసైటీ అధ్యక్షులు కోసం రామ్మోహన్ రెడ్డి ముల్లంగి శ్రీనివాసరెడ్డి ఎస్ కే ఖాదర్ వలీ, కాకుల పాటి శ్రీను, పడమటి సత్యనారాయణ, దొమ్మేటి కృష్ణంరాజు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులు కొద్దిగా ఓపిక పట్టాలి

- జిల్లా వ్యవసాయ అధికారి రామకృష్ణ

విశాలాంధ్ర - చాట్రాయి : ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీల సమస్య ఉన్న మాట వాస్తవమేనని రైతులు కొద్దిగా ఓపిక పట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి వై .రామకృష్ణ తెలిపారు. బుధవారం చాట్రాయి మండల రైతు భరోసా కేంద్రానికి ఆయన వచ్చిన సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రం సమస్యను విశాలాంధ్ర విలేఖరి ఆయన దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన వివరణ ఇచ్చారు. 64 లారీల రిజిస్ట్రేషన్ చేయించుకోగా ఇప్పటికే 120 లారీలతో ఎగుమతులు చేయించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పనిచేస్తుందన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి బి.శివశంకర్ తో కలిసి మొక్కజొన్న సాగును క్షేత్ర పరిశీలన చేశారు.

సహస్ర అడుగులు స్వాహా

-నాడు బీద అరుపులు నేడు దోపిడీలు

-ప్రజా సంపదను కాపాడిన చరిత్ర 'టీడీపీ'దే

-అంబానీ,ఆధాని రాజానగరం వైసీపీ సీటు కోసం ఆరాటం

- నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పెందుర్తి వెంకటేష్

విశాలాంధ్ర-రాజానగరం: ఎన్నికల ముందు బీద అరుపులు అరిచి ఎన్నికల తర్వాత నుండి మట్టి,ఇసుక, గ్రావెల్ వంటి సంపదల దోపిడీకి అధికార ప్రతినిధులు పాలుపడుతున్నారని రాజానగరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పెందుర్తి వెంకటేష్ అన్నారు. మండలంలోని కొత్త తుంగాపాడు, జి.యర్రంపాలెం గ్రామాలు సరిహద్దుల్లోని ఎర్రకొండల తవ్వకాలును తెలుగుదేశం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, తెలుగు తమ్ముళ్లు బుధవారం పరిశీలించారు.దీనిలో భాగంగా మట్టి మాఫియా అనధికారి కంగా తవ్విన ప్రాంతాలను చూసి ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెందుర్తి మాట్లాడుతూ తుంగపాడులోని పురాతనమైన రెండు కొండలు సుమారు 100 అడుగుల పైనే నేలమట్టం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ దశాబ్దికాలం పాలనలో ప్రజా సంపద, పర్యావరణ పరిరక్షణను కాపాడమని చెప్పారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల పాలనలో కొండలు, గుట్టలు,కొల్లగొట్టడం తో పాటు అక్రమాలను, అరాచకాలకు అడ్డాగా నియోజకవ ర్గాన్ని తయారు చేసారని మండిపడ్డారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దగ్గరకు అంబానీ,ఆధాని వంటి వ్యాపార దిగ్గజాలు వైసీపీ నుండి రాజానగరం అసెంబ్లీ సీటు ఇమ్మని అసిస్తున్నారని ఆరోపించారు.తమ వ్యాపారాలు సైతం ఆపేస్తామని తమకు ఆ సీటు కావాలని అడిగేరంటే ఏ స్థాయిలో అక్రమ ఆదాయ వనరులు ఉన్నాయో అర్థమవుతుందని ఎద్దేవా చేశారు.తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనుమతి లేని ఒక్క ఇసుక లారీని చుబించ లేదని,అయితే సమయం దాటిందని, ప్రమాదం జరిగినప్పు డు మాత్రమే లారీలను ఆపేవారన్నారు. ప్రస్తుతం వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తుంగాపాడు, కాపవరం, కునవారం,కోటి కేశవరం, మునగాల తదితర ప్రాంతాల్లో తవ్విన మట్టి మాఫియాను ఆధారాలతో చుబిస్తున్నామన్నారు. టీడీపీ హయాంలో నీరు చెట్టు పథకం ద్వారా చెరువులు శుభ్రం చేశామని, వైసీపీ హాయంలో ఏ పథకం ద్వారా చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు.అర్ధరాత్రి ఆడవారే కాదు సాయిత్రం ఆరు దాటితే మాగవాళ్ళ సైతం బయట తిరగలేని పరిస్థితుల్లో ప్రస్తుతం ఉన్నామని దుయ్యబట్టారు.టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మట్టి తవ్వకాలకు పాల్పడిన ప్రతిఒక్కరితో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజా సంపద ప్రజలకే అందాలని,ఎవరి పాలనలో ఎలా ఉన్నదో ప్రజలే గ్రహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు గంగిశెట్టి చంటిబాబు, పార్లమెంటు కన్వీనర్ కొల్లంరత్నం, నాయకులు తోటకూర నాగేశ్వరరావు, నిలపాల అరవరాజు,మద్దిపాటి చిన్న వెంకటేశ్వరరావు, దాసరి శ్రీనివాస్,చిట్టిప్రోళ్ల పద్దరాజు, మింగి లక్ష్మీనారాయణ,దూది కాంతారావు, దేశాల ,ఉప్పలపాటి వి.వి.సత్యనారా యణ రాజు వర్మ,సంగీత సత్యనారాయణ, ఖండవిల్లి లక్ష్మీ,సంగుల శ్రీనుమునసా అప్పారావు, టీడీపీ నాయకులు భారీగా పాల్గొన్నారు.

టీడీపీ నా ఊపిరి...గెలుపే నా లక్ష్యం

విశాలాంధ్ర - చాట్రాయి : టీడీపీ నా ఊపిరి అని పార్టీ గెలుపే నా లక్ష్యంగా నిరంతరం పయనిస్తున్నానని నూజివీడు ఏఎంసీ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు తెలిపారు. చాట్రాయి మండల టీడీపీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో కాపా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి కాపా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ యే తన శ్వాసగా,4 దశాబ్దాలుగా పనిచేస్తున్నానని గుర్తు చేశారు. పార్టీలో పదవుల కన్నా ప్రజాసేవే మిన్నగా పనిచేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అదికార ప్రతినిధి మండపాటి బసవారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు మరిడి చిట్టిబాబు, తెలుగు రైతు జిల్లా మహిళా కమిటీ కార్యదర్శి మాదాసు చంద్రకళ, మాజీ ఎంపిపి కందుల కృష్ణ, వెల్ది రాజా, వెల్ది అప్పారావు, నోబుల్ రెడ్డి, కంచర్ల హనుమంతరావు, బొర్రా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మా అబ్బాయి చనిపోయి మూడేళ్లు

అవుతున్నప్పటికీ బీమా రాలేదు

- ఓ బాధితురాలి ఆవేదన

విశాలాంధ్ర - చాట్రాయి : అయ్యా.... ప్రమాదంలో.... మా అబ్బాయి మరణించి మూడేళ్లు గడిచిపోయింది. నేటికి బీమా రాలేదు ఇప్పించండయ్యా.... అంటూ ఓ బాధితురాలు మొరపెట్టుకున్న వైనమిది. బుధవారం చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న ఎంపీడీవో మురళీమోహన్ వద్దకు చనుబండ పంచాయతీ సూరం పాలెం గ్రామానికి చెందిన కుక్కరపాటి లక్ష్మీ అనే బాధిత మహిళ తన దీనగాథను వివరించింది. మూడేళ్ళ క్రితం ప్రమాదంలో చేతికొచ్చిన తన కొడుకు చనిపోయాడని, రెక్కాడితే గాని డొక్కనిండని నిరుపేద కుటుంబమని తెలిపింది. దుర్భరమైన జీవితం గడుపుతున్నామని, నా కొడుకుకి రావలసిన బీమా ఇప్పించండి అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. స్పందించిన ఎంపీడీవో మురళీమోహన్ సంబంధిత శాఖల వారికి ఫోన్ చేసి సమాచారం తెలుసుకున్నారు. ఏ పథకం రావాలన్నా ప్రభుత్వం నిబంధన మేరకే ఆధారపడి ఉంటుందని మరోసారి పై అధికారులకు తెలియజేయాలని వివరించారు.

డాక్టర్ బిఆర్ కృష్ణ ప్రసాద్ రాధమ్మ దంపతులకు సన్మానం

విశాలాంధ్ర - అమలాపురం : ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక, కోనసీమ రచయితల సంఘం నూతన కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన అమలాపురం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బిఆర్ కృష్ణ ప్రసాద్, రాధమ్మ దంపతులను బుధవారం స్థానిక సూర్య నగర్లో గల వారి స్వగృహంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షులు, ప్రముఖ సాహితీవేత్త నల్లా నరసింహమూర్తి, కోనసీమ రచయితలు సంఘం అధ్యక్షులు, ప్రముఖ కవి బివివి సత్యనారాయణ ఘనంగా సన్మానించారు. వైద్య, ఆధ్యాత్మిక, సేవారంగంలో నిరంతరం సేవలందిస్తున్న డాక్టర్ కృష్ణ ప్రసాద్ రాధమ్మ దంపతులు సాహిత్య సాంస్కృతిక రంగంలో కూడా సేవలు అందించాలని కవులు నల్లా, బివివి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాకారులు కవులను తప్పక ఆదరిస్తామని తెలిపారు. శ్రీ శ్రీ కళావేదిక జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ చేస్తున్న నిస్వార్థమైన సాహితీ సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో బుర్రకథ కళాకారుడు కడలి సత్యనారాయణ, విత్తనాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న 32మంది విద్యార్థులకు గ్రామ వైస్ ప్రెసిడెంట్ బాబురావు పాటశాల ఆవరణలో ఈ రోజు విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. బొబ్బర్లంక గ్రామం పాఠశాలలోనీ విద్యార్థులకు సర్పంచ్ చేతుల మీదుగా విద్యార్థులకు టాబ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నరాల శెట్టి సుబ్బలక్ష్మి, బొబ్బలంక గ్రామ సర్పంచ్, వాడపల్లి గ్రామ వైస్ ప్రెసిడెంట్ బాబురావు, ప్రధానోపాధ్యాయులు నాదెళ్ల వెంకట్రావు, లండన్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ప్రకాష్, విద్యా కమిటి చైర్మన్ శ్రీను, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.